స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్‌రైతు




సంపుటి : 78 సంచిక 32 10-8-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

# సిఎం ఎత్తుకు సిపిఎం చిత్తు!

కమ్యూనిస్టుల వ్యూహం బెడిసి కొట్టింది. భూపోరాటం వుచ్చులో ముఖ్యమంత్రిని బిగించి, వూపిరాడకుండా చేసి ఉక్కిరి బిక్కిరి చేయాలని ప్రయత్నించింది సిపిఎం పార్టీ. ముదిగొండ కాల్పుల ఘోరంతో ఆయనకు చెక్ చెప్పవచ్చునని ఆశించింది. కానీ ఆ ఎత్తులేవీ ఫలించలేదు. పైపెచ్చు వాటికి విరుగుడుగా ముఖ్యమంత్రి చూపిన రాజకీయ చాణక్యానికి కమ్యూనిస్టులే చిత్తైపోయారు.

ముదిగొండ కాల్పులకు బాధ్యత వహించి రాజీనామా చేయాలన్న తమ వత్తిడితో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఇరకాటంలో పడి పోతారని భావించారు. అయితే రాష్ట్ర నాయకులు తప్ప, కేంద్ర కమ్యూనిస్టు నేతలెవరూ ఈ కోరికను సీరియస్‌గా తీసుకోలేదు. పత్రికా ప్రకటనలకు మాత్రం పరిమితం చేశారు. సోనియాగాంధీ వద్ద చర్చలలో ఆ ప్రస్తావనే తేలేదు. సిపిఐ నేతలైతే ఇది అసలు తమ డిమాండ్ కాదు పొమ్మన్నారు.

మరొకప్రక్క రాజశేఖరరెడ్డి చాలా తెలివిగా మొత్తం సమస్యకు కులం రంగు పులిమారు. సిపిఎం నేత బి.వి. రాఘవులు కమ్మ కులానికి చెందిన వాడు కాబట్టి, అదే కులానికి చెందిన చంద్రబాబుతో కుమ్మక్కై తనను పదవి నుంచి దించడానికి కుట్ర పన్నుతున్నారని పిసిసి అధ్యక్షుడి చేత, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రుల చేత గోల చేయించాడు. అన్ని రాజకీయ సంస్కార హద్దులను అతిక్రమించి జరిగిన ఈ ఎదురు దాడి సిపిఎం నవ నాడులనూ కృంగ దీసింది. ఇటువంటి హీనమైన నిందలకు సమాధానం చెప్పడం చాలా కష్టం. అసలు సమస్యను ప్రక్కనపెట్టి మా రాఘవులు మంచోడు అని చెప్పుకోవాల్సిన దుర్గతి పట్టింది కమ్యూనిస్టులకు. కాంగ్రెస్ అనుసరించింది చాలా హీనమైన ఎత్తుగడ. కానీ రాజకీయాలలో సభ్యత, అసభ్యత అన్న తేడాలుండవు, చివరకు గెలుపెవరిది అన్నది మాత్రమే.

ఇప్పటికిప్పుడు మాత్రం సిఎం, సిపిఎంల మధ్య నడిచిన రాజకీయ క్రీడలో గెలుపు సిఎం పరమైంది. అది తాత్కాలికమే కావచ్చు. కానీ అధిష్టానం వద్ద తనకెంత బలమైన పలుకుబడి వుందో లోకానికి చాటి చెప్పుకోగల్గాడు వైఎస్. అంతకంటే ముఖ్యంగా రేపటి ఎన్నికలలో కాంగ్రెస్‌ను వదలి టిడిపితో జత కట్టడానికి సిపిఎం ఇబ్బంది పడే పరిస్థితి కల్పించాడు. ఆ ఆలోచన కేవలం కుల ప్రభావం అన్న నిందను ప్రచారంలో పెడుతున్నారాయన. పనిలో పనిగా సిపిఎం అడిగిన భూపోరాట సంబంధిత డిమాండ్లను కూడా నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు. స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన భూ కమీషన్ నియామకం కుదరదు పొమ్మన్నాడు. కమ్యూనిస్టులు ఆక్రమించిన స్థలాలకు పట్టాలు ఇవ్వడం జరగదన్నాడు. మూడు నెలల పాటు శ్రమించి, లక్షలాది మందిని కూడగట్టుకుని, లాఠీ దెబ్బలు తిని, తుపాకీ తూటాలకు తమ వారిని బలి చేసిన కమ్యూనిస్టులు ఈ పరిస్థితి వూహించలేదు. ఢిల్లీ సర్కారు తమ మద్దతుతో నడుస్తున్నది కాబట్టి, తాము అడిగిన ఏ కోరిక అయినా తీర్చక తప్పదని ఆశ పడ్డారు. కానీ లెఫ్ట్ పార్టీల కేంద్ర నాయకత్వాలు రాష్ట్ర సమస్యలకు, కేంద్ర రాజకీయాలకు దూరం పాటించడం వల్ల వారి ఆశ నెరవేరలేదు.

ఈ నేపథ్యంలో రెండవ దశ భూపోరాటం ప్రారంభిస్తున్న కమ్యూనిస్టులను నిలువరించడానికి కూడా సన్నద్ధమై పోతున్నాడు ముఖ్యమంత్రి. అందుకాయన ఎంచుకున్న పాశుపతాస్త్రం – ప్రచారం మాత్రమే. వారు ఏ రోజు భూపోరాటం ప్రకటిస్తే, అదే రోజు అధికారుల చేత ఆ ప్రాంతంలో ఇళ్ల స్థలాల పట్టాల పంపకం జరిపించి, దానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి, వారికి మనిషి మిగలకుండా చేయాలన్నది వ్యూహం. పట్టాలిస్తున్నారంటే జనం ఎగబడి వస్తారని, పోరాటానికి వెళ్లరని భావిస్తున్నాడు ముఖ్యమంత్రి. అదే సమయంలో ఎక్కడైనా కమ్యూనిస్టులు రెచ్చగొట్టే తీరులో ఉద్యమం

తొరవ 16వ పేజీలో

## హమ్మయ్య... ప్రమాదం తప్పింది!

ముదిగొండ కాల్పుల ఉదంతం వల్ల పార్టీకి కాని ప్రభుత్వానికి కానీ పెద్దగా నష్టం జరగలేదని భావిస్తున్నారు ముఖ్యమంత్రి. చంద్రబాబుకు బషీర్‌బాగ్ వలే ఇది తన మెడకు చుట్టుకొంటుందని మొదట భయపడ్డానని; కానీ రోజులు గడిచే కొద్దీ దాని ప్రభావం ప్రజల మీద లేదని అర్థం కావడంతో ప్రమాదం తప్పిందన్న నిశ్చింత వ్యక్తం చేస్తున్నారాయన. అంత మంది చనిపోయినా జనంలో తన పట్ల పెద్ద వ్యతిరేకత కనిపించక పోవడం తన అదృష్టమని; తన పట్ల జనంలో మోజు తగ్గక పోవడం వల్లనే అంత మంది చనిపోయినా రాజకీయ నష్టం జరగలేదని తన ఆంతరంగికుల వద్ద చెప్తున్నాడు ముఖ్యమంత్రి.

## డిగ్గీ షో...

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కేంద్ర పరిశీలకుడు దిగ్విజయ్‌సింగ్ హైదరాబాద్ పర్యటన ఉత్తి ప్రదర్శన మాత్రమే అన్న నిజం అందరికీ అర్థమైపోయింది. ముదిగొండ కాల్పుల తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిపై కేంద్ర వామపక్ష నేతలు చేసిన ఆరోపణలు, రాజీనామా డిమాండ్ నేపథ్యంలో దిగ్విజయ్‌సింగ్ హైదరాబాద్ వచ్చారు. ఆయన రాకకు ఒక రోజు ముందు, వామపక్షాల విషయంలో ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలని ఏఐసిసి పెద్దలు ఆదేశించినట్లు పత్రికలలో వార్తలు వ్రాయించారు. ఈ వార్తల వెనుకే ఆయన రావడం వల్ల, ముఖ్యమంత్రిపై కాంగ్రెస్ నాయకత్వం ఒత్తిడి పెంచుతున్నాదన్న పుకార్లు కూడా ప్రచారంలో పెట్టారు. అయితే తీరా ఆయన పర్యటన తీరు చూస్తే అంతా ఉత్తిదే అన్న నిజం అర్థమై పోయింది. వామపక్షాల కళ్లనీళ్లు తుడవడానికే ఒక షో నిర్వహించి వెళ్లడం తప్ప, రాజశేఖర్‌రెడ్డిపై ఇసుకరేణువంత బరువు కూడా పెట్టలేదాయన.

## పాత్రికేయులకు స్వర్ణయుగం

కొత్తగా రాబోతున్న ప్రతికలు, టివి ఛానళ్ల పుణ్యమా అని పాత్రికేయుల పంట పండుతున్నాదిప్పుడు. నిన్న మొన్నటి వరకు అన్ని వృత్తులలోకి అధమం ఏది అని అడిగితే, తడుముకోకుండా పత్రికా రచనను పేర్కొనే పరిస్థితి ఉండింది. ఒక్క ఈనాడు తప్ప మరే తెలుగు దిన పత్రిక తమ విలేకరులకు జీతాలిచ్చేది కాదు. వార్త, ఆంధ్ర ప్రభ యాజమాన్యాలైతే, జీతాలడిగే విలేకరులను ఎగ తాళిగా చూసేవారు. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో పని చేసే సిబ్బంది కూడా నెల జీతం కోసం చకోర పక్షుల వలే ఎదురు చూడవలసిన దుర్గతి. నెలలో ఏదో ఒకరోజు ముష్టి విదిలించినట్లు జీతం రాళ్లు చేతిలో పోసే వారు. గట్టిగా అడిగితే ఉద్యోగం నుంచి తీసి పారేస్తారేమోననే భయంతో యాజమాన్యాల కనుసన్నుల్లో అణిగి మణిగి బ్రతికే వారు విలేకరులు.

ఇప్పుడు ఆ సీన్ తిరగబడింది. తమ సిబ్బందిని చూసి హడలి చస్తున్నాయి యాజమాన్యాలు. గట్టిగా మాట్లా

తొరవ 16వ పేజీలో






# బుచ్చి ముస్లింల ఆదర్శం

కుల విద్వేషాలు, మత ఘర్షణలు దేశంలో ఎక్కడో ఒకచోట నిత్యం జరుగుతూనే వుంటాయి. హిందూ, ముస్లింల మధ్య గొడవలు, క్రైస్తవంలోకి మార్పిడిలు గురించి రోజూ వింటూనే ఉంటాం. మతాల మధ్య చిచ్చు పెట్టే వారికి, మతం రంగుతో రాజకీయం చేసేవారికి చెంపపెట్టుగా, ఫలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు బుచ్చిరెడ్డి

### మసీదును పగులగొట్టను ఒప్పుకొన్నారు.

పాళెం ముస్లింలు. బుచ్చిరెడ్డిపాళెంలోని మూడు జంక్షన్ల సెంటర్ నుంచి కాశీపాళెం వరకూ 3.47కోట్లతో రోడ్ల విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. దానిలో భాగంగా రోడ్డుకిరువైపులా ఆక్రమణలు తొలగిస్తున్నారు అధికారులు. అయితే మసీదు, వినాయకుని గుడి వుండే ప్రాంతంలో రోడ్డు విస్తరణ కోసం కొంత భాగం తొలగించాల్సి వచ్చింది. ఈ విషయంలో వినాయక దేవాలయం తొలగించరాదంటూ స్థానిక బిజెపి

తొరవ 14వ పేజీలో



పేదలకు ఇళ్ల స్థలాలు, మిగులు భూములు పంచాలంటూ కలెక్టరేట్ వద్ద బిజెపి చేసిన పికెటింగ్‌లో మాట్లాడుతున్న ఆ పార్టీ జాతీయ నేత వెంకయ్య నాయుడు. ప్రక్కన బండారుదత్తాత్రేయ, సురేష్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి తదితరులున్నారు.

# కార్యకర్తలు చెప్పినట్లు చేస్తా!

అంగట్లో అన్నీ వున్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి తయారైందని ఉదయగిరి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాపోతున్నారు. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, ఎవరికి వారుగా వ్యవహరించడంతో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా ప్రజల్లో పలుచన

### సమావేశంలో గట్టి హామీనిచ్చిన మేకపాటి

అవుతున్నామని, తెలుగుదేశం పార్టీ ముందు చిన్న బోతున్నామంటూ కార్యకర్తలు తమ మనసులోని భావాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వెలిబుచ్చారు. చాలా కాలం తర్వాత ఆగస్టు 1న జరిగిన సమావేశానికి నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కార్యకర్తలకు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడే అవకాశం ఇవ్వడంతో తమ ఆవేదనను

తొరవ 14వ పేజీలో

# కామాక్షమ్మ సన్నిధిలో ఇంటి దొంగలు!

ఇటీవల కాలంలో దేవుని నగలు, సొత్తు దిగమింగే వారి సంఖ్య ఎక్కువైంది. ఏమి చేసినా దేవుడు చూస్తుంటాడు తప్ప ఏమీ చేయడులే అని ధైర్యమో? ఏమో? ప్రతి ఒక్కరూ భగవంతుని సొమ్ముకు ఆశ పడుతున్నారు. జొన్నవాడలోని కామాక్షితాయి ఆలయంలో, అమ్మవారి నగలు, ఇతర వస్తువులను కొందరు గుటకాయస్వాహా చేస్తున్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడన్నట్లు దేవస్థానం సిబ్బందే అమ్మవారి సొత్తును కాజేస్తుంటే ఇక ఎవరు వాటికి కాపలాకాస్తారు. ఆలయ సిబ్బంది, పూజారులు, అధికారులు

### దేవస్థానంలో విలువైన వస్తువుల మాయం

ఇలా ఎవరికి వారు అవినీతికి పాల్పడుతుండడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. తమ జేబులు నింపుకోవడానికి తప్ప దేవస్థానం అభివృద్ధికి ఒక్కరూ చర్యలు చేపట్టడం లేదు. అమ్మవారికి చెందిన విలువైన వస్తువులు మాయమైపోతున్నాయి. వెండి రథానికి చెందిన ఇరుసులు, ప్రసాదాల కోసం వినియోగించే 50కిలోల రాగి అండా, 50కిలోల కంచు గంట దొంగిలింపబడ్డాయి. వీటిని ఎవరు చోరీ చేశారో తేలడం లేదు. గతంలోనూ స్వామివారి 30కిలోల వెండి వింజామర పోయింది. దీనిపై పెద్దఎత్తున రాద్ధాంతం కావడంతో గుట్టుచప్పుడు కాకుండా కొత్త వింజామరను ఒక పూజారి తెచ్చి

తొరవ 14వ పేజీలో



నెల్లూరు పొగతోటలోని అవినాష్ ఫిజియో థెరపి, ఫిజికల్ ఫిట్‌నెస్ క్లినిక్ ప్రారంభోత్సవంలో డాక్టర్లు జెట్టి శేషారెడ్డి, వైయెన్.రెడ్డి, అవినాష్.



నెల్లూరు సెంట్రల్ జైలుకు అంబులెన్స్ తాళాలు బహూకరిస్తున్న కలెక్టర్ రవిచంద్ర. అందుకొంటున్న సూపరింటెండెంట్ ఫరూక్ అలీ, డాక్టర్ సుధాకర్.

# మండల సమావేశం... అరగంటా?

మండల సమావేశాలు ఎంత మొక్కుబడిగా జరుగుతున్నాయో చెప్పేందుకు జులై 28న జరిగిన మర్రిపాడు మండల సమావేశం ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ సమావేశానికి నలుగురు ఎంపిటిసిలు మాత్రమే హాజరు కాగా, ప్రభుత్వ పక్షాన ఎంపిడీవో, ఎండిపి, మరో నలుగురు అధికారులు మాత్రమే హాజరై అరగంటలో ముగించి వేయడం చర్చనీయాంశమైంది. కోరం లేకుండా సమావేశాలు నిర్వహించరాదు. అటువంటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు చెల్లవు. అయితే ముందుగా అనుకున్న అజెండా ప్రకారం అంశాలన్నీ మినిట్స్ బుక్‌లో పొందుపరచి మండల సభను నిర్వహించి మమ అనిపించారు. గ్రూప్-1 పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించి ఇటీవలే ఎంపిడివోగా ఉద్యోగంలో చేరిన ఎ.సరళాదేవి తన తెలివితేటలతో సమావేశానికి సార్థకత చేకూరుస్తుందని అందరూ ఆశిస్తే ఆమె తన తొలి ప్రయత్నంలోనే ఎత్తుపల్లాలు తెలుసుకోలేక చతికిలబడింది. వచ్చే సమావేశాలనైనా కోరంతో జరిపి తన ప్రతిభను ఎంపిడివో నిరూపించు కోవాలసిన అవసరం ఎంతైనా ఉంది.

# ఉదయగిరి నేతల్లో వైషమ్యాలు!

ఉదయగిరి నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరాశ, నిస్పృహలో వున్నారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకుల్లో వైషమ్యాలు కార్యకర్తలకు నీరసం తెప్పిస్తున్నాయి. అభివృద్ధి పనులకోసం అన్ని ప్రభుత్వ శాఖల నుంచి కోట్ల రూపాయలు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గానికి మంజూరు చేయిస్తున్నా, కార్యకర్తల్లో మాత్రం చురుకుదనం కొరవడింది. లక్షరూపాయలు అంచనా వ్యయం అయ్యే పనికి పదివేల ఖర్చుతో శిలాఫలకాలు వేసి గతంలో ప్రచారం చేసుకున్నారు. ప్రస్తుతం వందల కోట్ల రూపాయల పనులు జరుగుతున్నా చాలా, వాటికి శంఖుస్థాపనలు కూడా చేయకపోవడం పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు సంతోషమేమోగానీ, కార్యకర్తలను మాత్రం బాధ పెడుతోంది. తెలుగుదేశం హయాంలో ఆపార్టీ నాయకులు, సానుభూతి పరులు పనులు చాటుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినా కార్యకర్తలకు అలాంటి అవకాశం దక్కకపోవడంతో కిందిస్థాయి కార్యకర్తలకు కష్టంగా వుంది. చివరకు ఎమ్మెల్యే పాల్గొనే సమావేశాలు, పర్యటనల వివరాలను సైతం నిర్వాహకులు

తొరవ 14వ పేజీలో



వెంకటాచలంలో అటవీశాఖ ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో మొక్కను నాటుతున్న ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి. ప్రక్కన మంత్రులు రామనారాయణరెడ్డి, విజయరామరాజు తదితరులున్నారు.

# మహిళల్లో సృజనాత్మకతను వెలికి తీస్తున్న... వాసవి క్లబ్!

మహిళలు చైతన్యవంతులైతే సమాజం చైతన్యవంతం అవుతుందనేది లోకోక్తి. మహిళలు కుటుంబాన్ని, కుటుంబ బాధ్యతలను ఎంత సమర్థవంతంగా నిర్వహిస్తారో అందరికీ తెలిసిందే. పురుషులకు ఎందులోనూ ఏ మాత్రం తీసిపోరనేది పలు సమయాల్లో, ప్రపంచానికి తేట తెల్లం చేశారు. ఎంతో శక్తివంతమైన మహిళలు మొదట్లో అనేక సంవత్సరాలపాటు వంటింటికే పరిమితమయ్యారు. భర్త, పిల్లల యోగ క్షేమాలను చూసుకుంటూ, ఇంటిని చక్కదిద్దుకోవడానికి మాత్రమే వారు తమ తెలివితేటలను వినియోగించేవారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు మారుతున్నారు. ఉద్యోగం పురుష లక్షణం అనే దగ్గర నుంచి మహిళలు ఉద్యోగాలు చేయగలరు. అనే వరకు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి మహిళలు ఎందులోనూ తీసిపోలేరని నిరూపించారు. అక్కడ నుంచి రాజకీయ రంగంలోనూ మహిళలు విజయవంతమైన పాత్రనే పోషించారు. గ్రామ సర్పంచ్ నుంచి దేశప్రధాని, దేశాధ్యక్ష స్థానం వరకు మహిళలు ఎదిగి వారి శక్తియుక్తులు, తెలివితేటలు చాటి చెప్పారు. దీనితో పాటు సమాజానికి పనికి వచ్చే కార్యక్రమాలు చేపట్టాలని, సమాజాభివృద్ధికి కృషి చేయాలనే పట్టుదల మహిళల్లో వచ్చింది. అలాంటి ఆలోచనల నుంచే అనేక మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు వచ్చాయి. ఈ కోవకు చెందినదే వాసవి వనిత క్లబ్. ఈ క్లబ్ వైశ్యకులానికి చెందిన వారు తమ మహిళల్లో దాగిన సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసం జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసుకొన్నది కావడం గమనార్హం. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అనేక ప్రాంతాల్లో ఏర్పాటైన ఈ వాసవి వనిత క్లబ్ నెల్లూరులోనూ ఏర్పాటైంది. 2003 సంవత్సరంలో దీనిని ఏర్పాటు చేశారు. వాసవి వనిత క్లబ్‌కు మొట్టమొదటి అధ్యక్షురాలిగా విజయ పనిచేశారు. తర్వాత వాణి, కెఎల్.సుకన్య, పద్మావతిలు అధ్యక్షులుగా పనిచేయగా, ప్రస్తుతం పద్మప్రియ అధ్యక్షురాలిగా ఉన్నారు. పదిమంది కలసి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నదే ఈ క్లబ్ ఆశయం. వాసవి వనిత క్లబ్ ఏర్పాటైన నాటి నుంచి జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మెగా మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి నగరంలోని శివారు ప్రాంతాల ప్రజలతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యచికిత్సలు నిర్వహించడం కోసం పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు నిర్వహించడం ఈ క్లబ్ సేవానిరతికి నిదర్శనం. ఆమంచర్లలో గల కుష్టువ్యాధి రోగులకు తమ చేయూతనందించడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు తమ వంతు సహాయ సహకారాలు అందించడం వాసవి వనితలు చేస్తున్న సేవానిరతిని తెలియజేస్తున్నాయి. వీటితోపాటు నెల్లూరు నగరంలోగల విశ్వభారతి అంధుల పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యం కోసం మూడు లక్షల రూపాయలను వెచ్చించి పిల్లలు ఉండేందుకు తరగతి గదులను, టాయిలెట్లను నిర్మించి ఇవ్వడం వంటి మంచి పనిని వాసవి వనిత క్లబ్ చేసింది. వికలాంగులు మిగతా వారికి ఏమాత్రం తీసిపోరని, వారిలో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసి వారిని వెన్నుతట్టి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో టౌన్ హాల్లో అంగవికలురైన పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అందరిచేత శభాష్ అనిపించుకోవడం ఈ క్లబ్ సభ్యులకే చెల్లింది. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఏడవ తరగతి, పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనపరచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బంగారు పతకాలు,

తరువ 14వ పేజీలో

**2003లో నెల్లూరులో ఏర్పాటైన వాసవి క్లబ్ వైశ్యులలోని మహిళల అభ్యున్నతికేగాక పలు సమాజసేవా కార్యక్రమాలను చేపట్టి పేరుగాంచింది.**




వాసవి క్లబ్ నేతృత్వంలో స్కూల్ పిల్లలకు వైద్య శిబిరం.



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ సభ్యులు.



అభినందన... మందారమాల!

ఆదర్శం మీ వ్యక్తిత్వం
అమోఘం మీ భక్తితత్వం
ఆచరణీయం మీ మానవత్వం
అపురూపం మీ దాతృత్వం !

కృషి వుంటే మనుషులు ఋషులవుతారని
చాటిన మహోన్నత వ్యక్తి, మా ఆత్మీయులు
కేంద్రగనుల శాఖ సహాయమాత్యులు

డా॥ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి గారు

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, మాన్యులు,

డా॥ వై.యస్.రాజశేఖరరెడ్డి గారి

చేతుల మీదుగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన
డా॥ బెజవాడ గోపాలరెడ్డి అవార్డును
స్వీకరించిన శుభసందర్భంలో...

హృదయపూర్వక శుభాకాంక్షలు

దువ్వూరు శివకుమార్‌రెడ్డి
నెల్లూరు.

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06


## స్వర్ణయుగం

మొదటి పేజీ కొరవ

డితే ఉద్యోగాలు వదులుకొని వెళ్లి పోతారేమోనని భయపడిపోతున్నారు. వార్త యాజమాన్యం కూడా నెల మొదటి రోజు జీతాలిచ్చేస్తున్నాదిప్పుడు. ఈనాడు, ఆంధ్రజ్యోతి యాజమాన్యాలు తమ సిబ్బందికి ఇబ్బడి ముబ్బడిగా జీతాలు పెంచేస్తున్నాయి. ఒకేసారి రెట్టింపు చేసిన సంఘటనలు ఉన్నాయి. సిబ్బంది సంక్షేమ చర్యలు చేపడుతున్నారు. ఆదివారం వనభోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. బహుమతులు, ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. సిబ్బందిని ఇంటి అల్లుళ్లవలే చూసుకొంటున్నారు. మర్యాదలతో ముంచెత్తుతున్నారు. సాక్షి, సూర్య వంటి కొత్త దినపత్రికలు, టివి9, ఎన్‌టివి వంటి ఛానళ్లు పత్రికారంగం లోని వివిధ విభాగాలలో పనిచేసే వారిని అయస్కాంతం వలే ఆకర్షించడమే ఇందుకు కారణం. ఈవారంలో ఒక్క వార్త దినపత్రిక నుంచే ఏడుగురు సీనియర్ రిపోర్టర్లు సాక్షికి తరలి వెళ్లారట. నిన్న మొన్నటి వరకు పదిహేను, ఇరవై ఏళ్ల అనుభవం కలిగిన రిపోర్టర్లు, సంపాదక సిబ్బందికి కూడా పది పన్నెండు వేలకు మించి జీతం లభించేది కాదు. కానీ ఇప్పుడు ఒక్క సారిగా ఆ మొత్తం పాతిక నుంచి యాభైవేలకు పెరిగి పోయింది. కొన్ని విభాగాలకు ఎంత జీతం ఇస్తామన్నా మనిషి దొరకని పరిస్థితి. తెలుగు పత్రికా లోకంలో పాత్రికేయ సిబ్బందికి ఇంత మొత్తాలలో జీతాలొస్తాయని ఎవరూ కల కూడా కనలేదు. కాలము హిమ అంటే ఇదే కాబోలు.

## సిపిఎం చిత్తు

మొదటి పేజీ కొరవ

నడిపినా పోలీసులు సంయమనంతో వ్యవహరించాలని, మరీ ప్రమాదం అనిపిస్తే అక్కడ నుంచి పోలీసులు వెళ్లి పోవాలే తప్ప కాల్పుల వంటి తీవ్ర పరిస్థితులకు పూనుకోకూడదని ఖండితంగా ఆదేశించాడు ముఖ్యమంత్రి. మరొకసారి ముదిగొండ వంటి సంఘటనలు పునరావృతం కాకూడదని నిక్కచ్చిగా చెప్పాడు. మొత్తం మీద భూపోరాటంతో ఇమేజి పున్న రాజకీయ ప్రయోజనాల నుండి లబ్ధి పొందాలని ఇటు కమ్యూనిస్టులు, అటు కాంగ్రెస్ పార్టీ శతధా ప్రయత్నిస్తున్నాయి. ఇందులో తుది గెల్పు ఎవరిది నిర్ణయించవల్సింది ప్రజలే. అందుకు వేదిక రేపటి శాసన సభ ఎన్నికలు మాత్రమే.

## పుణ్యం చేసుకొంది

4వ పేజీ కొరవ

గోపాలరెడ్డిగారి కుమారుడు కృష్ణ మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని పట్టు శాలువాతో సత్కరించారు, కుమార్తె శ్రీమతి అనూరాధ తండ్రి జ్ఞాపకార్థం వివిధ సంస్థలకు మూడు లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. కెవిరెడ్డి, విగ్రహ శిల్పి ఆచార్య డి.రాజకుమార్ ఉడయార్లను ముఖ్యమంత్రి సత్కరించారు. ఈ సభకు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి అధ్యక్షించారు.

గోపాలరెడ్డిగారి విగ్రహంలో ఆయన పోలికలు కొద్దిగా ఉండేటట్లు జాగ్రత్తపడి ఉంటే బాగుండేది కదా అన్నది సభకు హాజరైన ఆయన అభిమానుల చిన్న కోరిక.

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు

అతి తక్కువ ఖర్చుతో 34,999 రూపాయలకే నవంబర్‌లో విదేశీయానం
మలేషియా, సింగపూర్, థాయ్‌లాండ్, ఫిలిప్పైన్స్, ఇండోనేషియా, బ్రూనెయి
కౌలాలంపూర్‌లో నవంబర్ 17తేది 2007 మీ అభిమాన తెలుగు సినీతారల ప్రదర్శన చూడవచ్చు
నవంబర్ 9 నుంచి 18తేది హైదరాబాద్ - మద్రాసుల నుంచి ప్రయాణం
నవంబర్ 19 నుంచి 28తేది కౌలాలంపూర్ నుండి తిరిగి రాక
మీరెంత మంది అయినా సరే ఆహ్లాదకరమైన విహారయాత్ర చేయండి. చక్కటి అనుభూతిని పొందండి.
త్వరపడండి. మీ టిక్కెట్‌లు రిజర్వ్ చేసుకొనండి. పది రోజులు రూ.34,999/-లు

ప్యాకేజి-1
మలేషియా - 3 రోజులు
సాబా - 3 రోజులు
బ్రూనెయి - 2 రోజులు
ఫిలిప్పైన్స్ - 2 రోజులు

ప్యాకేజి-2
మలేషియా - 3 రోజులు
సింగపూర్ - 3 రోజులు
థాయ్‌లాండ్ - 3 రోజులు
ఇండోనేషియా - 1 రోజు

Booking Amount Rs.10,000/- Balance amount to be paid within 7 days or 21 days before departure confirmation among with other documents.

Contact : 98850 85723


శ్రీ కాటంరెడ్డి సుబ్బారెడ్డి గారు

ప్రథమ వర్ధంతి

మా అభివృద్ధికి కారకుడు, మా తండ్రిగారైన
శ్రీ కాటంరెడ్డి సుబ్బారెడ్డి గారి
ప్రథమ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకొంటూ...

కుమారులు
కె.శ్రీధర్‌రెడ్డి, కె.యస్.పవన్‌కుమార్
మరియు కుటుంబ సభ్యులు

Management & Staff :
SREEDHAR CLEARING SERVICES (P) LTD., Chennai.
SRIPA AQUA MARINE (P) LTD., Nellore.
SRIPA SCAMPI HATCHERIES (P) LTD., Nellore.
SRI TRRIMEGHA HOTELS (P) LTD., Nellore.
SRIPAK LOGISTICS (P) LTD., Nellore.

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.